క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లెందు: తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ సొసైటీ సెక్రెటరీ ఆదేశానుసారం ఇల్లెందు మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో పలు ఖాళీలు భర్తీ చేసేందుకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ముద్ధసిర్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు లెక్చరర్, స్టాఫ్ నర్స్, సెక్యూరిటీ గార్డు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను కలెక్టరేట్‌లోని మైనారిటీ విభాగంలో అందజేయాలని, ఇల్లెందు మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో కూడా 5వ తేదీ లోపు అందజేసే అవకాశం ఉందన్నారు. వివరాలకు 9866401175 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేడు రైతు సదస్సు



మాట్లాడుతున్న కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచరూరల్: జగన్నాథపురం గ్రామంలోని రైతువేదికను డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తహసీల్దార్ రంగాప్రసాద్, ఏఓ శంకర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడారు. శనివారం జగన్నాథపురం, పాండురంగాపురం, పుల్లాయిగూడెం, బంజర గ్రామాల్లోని రైతువేదికల్లో రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జగన్నాథపురం రైతువేదికలో జరగనున్న సదస్సుకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హాజరై ఉదయం 9.30 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి



మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

పాల్వంచ: అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని, పాలన విస్మరించిన పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పిల్లవాగు, పేటచెరువు, శ్రీనివాకాలనీ, రాహుల్ గాంధీనగర్, ఇందిరా కాలనీ, హమాలీకాలనీ, పాలకోయ తండా తదితర ఏరియాల్లో పర్యటించారు. మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం లక్ష మందితో జూన్ 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్న సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, సుధాకర్, అన్నవరపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీను, గూడెపూరి రాజు, జ్యోతుల రమేష్, చేరాలు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు తెలంగాణ చరిత్రను తెలుసుకోవాలి



సిబ్బందితో మాట్లాడుతున్న అలివేలు

పాల్వంచరూరల్: విద్యార్థులు తెలంగాణ చరిత్రను తెలుసుకోవాలని సాంఘిక సంక్షేమ సొసైటీ డిప్యూటీ కార్యదర్శి కె.అలివేలు అన్నారు. లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం తరగతి గదులను, కిచెన్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

టేకులపల్లి: సులానగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల ఈదురు గాలుల బీభత్సానికి నిరుపేద అయిన ఉండేటి రాణి ఇంటి పైకప్పు రేకులన్నీ ధ్వంసం అయ్యాయి. స్పందించిన బీఆర్ఎస్ నేత ఉండేటి బసవయ్య ఆధ్వర్యంలో రేకులు తీసుకొచ్చి స్వయంగా పైకప్పులో అమర్చి మానవత్వాన్ని చాటుకున్నారు. టేకులపల్లి మండలం కొత్తతండా(పి) పంచాయతీ మాలపల్లి గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతుడు బియాని భోజరాజుది రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ప్రెగళ్లపాడు పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో భోజరాజు కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులను వితరణగా అందజేశారు.



ఇల్లెందు: సింగరేణి కార్యాలయంలో జీఎం షాలేమురాజు, అధికారులు, కార్మిక సంఘాల నేతలు



ఇల్లెందు: జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, నాయకులు



సింగరేణి(కొత్తగూడెం): అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఏరియా జీఎం రమేష్

ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సింగరేణి, కేటీపీఎస్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపాల వద్ద, ప్రొఫెసర్ జయశంకర్ సార్, బీఆర్ అంబేడ్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల ఆత్మబలిదానం వలన తెలంగాణ సిద్ధించిందన్నారు. ఇంకా కష్టపడి మరింత అభివృద్ధి సాధించుకోవాలని ఆకాంక్షించారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందురూరల్: తహసీల్దార్ కార్యాలయంలో..



జూలూరుపాడు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..





కొత్తగూడెంఅర్బన్: జిల్లా గ్రంథాలయంలో..., మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్





ఇల్లెందురూరల్: మండల పరిషత్ కార్యాలయంలో..., సుభాష్‌నగర్‌లో...





చుంచుపల్లి: వేడుకలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, కొత్తగూడెం సొసైటీ కార్యాలయంలో..







పాల్వంచ: కేటీపీఎస్‌లో మాట్లాడుతున్న సీఈ వెంకటేశ్వరరావు, సర్కిల్ కార్యాలయంలో.. అమరవీరులకు నివాళులర్పిస్తున్న తహసీల్దార్, కమిషనర్, సీఐ



చుంచుపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..



సుజాతనగర్: తహసీల్దార్ కార్యాలయంలో ..



టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ...



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



పాల్వంచరూరల్: బంద్రుగొండ పంచాయతీలో..



ఎంపీడీఓ కార్యాలయంలో..



జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



జూలూరుపాడు: తహసీల్దార్ కార్యాలయంలో..







పోలీస్ స్టేషన్‌లో.., సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



సింగరేణి(కొత్తగూడెం): అమరవీరులకు నివాళులర్పిస్తున్న కూనంనేని సాంబశివరావు



ఇల్లెందు: మున్సిపల్ కార్యాలయం వద్ద.. చైర్మన్ డీవీ, కమిషనర్ అంకుషావలీ



కొత్తగూడెంఅర్బన్: ఉద్యమకారుల ఆధ్వర్యంలో..



పాల్వంచ: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..



పాల్వంచరూరల్: ఐసీడీఎస్ కార్యాలయంలో..



సింగరేణి(కొత్తగూడెం): ప్రకాశం స్టేడియంలో సాంస్కృతిక ప్రదర్శన

ఖమ్మంలో పీవైఎల్ రాష్ట్ర మహాసభలు



మాట్లాడుతున్న రమేష్

ఇల్లెందురూరల్: ఈనెల 5, 6 తేదీలలో ఖమ్మంలో పీవైఎల్ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని యువత అధిక సంఖ్యలో హాజరు కావాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి మోకాళ్ల రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్లుగా యువతకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఉద్యమ సమయంలో ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ నేడు ఉద్యోగాలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను లీక్ చేసి యువత ఆకాంక్షలతో ఆటలాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. కనీసం యువత స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేయడం లేదని విమర్శించారు. యువత పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రాష్ట్ర మహాసభలలో నేతలు దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. సమావేశంలో కిన్నెర గోపాల్, రావూరి ఉపేందర్, కల్యాణి, రవి, లింగస్వామి, అనిల్, సందీప్, శంకర్ పాల్గొన్నారు.

ఒకటే పంచాయతీ.. రెండు చోట్ల జెండావిష్కరణ



మొక్కంపాడులో జెండావిష్కరణలో పాల్గొన్న సర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు



మొక్కంపాడుతండాలో పాల్గొన్న సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానికులు

టేకులపల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలు ఎగురవేసి సంబురాలు జరుపుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు మొక్కంపాడు పంచాయతీలో మాత్రం రెండు గ్రామాల్లో రెండు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేయడం విశేషం. ఈ పంచాయతీలో మొక్కంపాడు (ఆదివాసీల గుంపు), మొక్కంపాడుతండా (లంబాడీల తండా) రెండు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. అధికారికంగా మొక్కంపాడు పేరుతోనే పంచాయతీ ఏర్పడింది. మొక్కంపాడుతండాలో సర్పంచ్ విజయ ఆధ్వర్యంలో కార్యదర్శి లేకుండానే ఉదయమే జెండాను ఆవిష్కరించగా, మొక్కంపాడులో 10 గంటలకు కార్యదర్శితో కలిసి జాతీయ జెండాను ఎగుర వేశారు. మొక్కంపాడుతండాలోనే పంచాయతీ కార్యాలయం ఉండాలని, అధికారిక హోదా ఇక్కడే ఉండాలని కొంతకాలంగా సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, స్థానికులు ఉన్నతాధికారులకు లేఖలు అందజేస్తున్నారు. ఈ క్రమంలో తండాలోనే ఓ తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేసుకుని అక్కడే రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవడం విశేషం.

భారతీయ వైద్యానికి ‘ఈకే మిషన్’ ప్రాణం



భూమి పూజ చేస్తున్న డైరక్టర్ బలరాం

కొత్తగూడెంటౌన్: కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా మాస్టర్ ఈకే మిషన్ భారతీయ వైద్యానికి ప్రాణం పోస్తోందని సింగరేణి డైరక్టర్ (పా) బలరాం అన్నారు. శుక్రవారం రైటర్ బస్తీలోని మాస్టర్ ఈకే మిషన్ అధ్యాత్మిక హోమియో సేవా సంస్థకు కేటాయించిన స్థలంలో డైరెక్టర్(పా) బలరాం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతీయ వైద్య విధానమైన ఆయుష్‌శాఖలో భాగంగా హోమియో సేవలను అందిస్తూ భారతీయ వైద్యానికి ప్రాణం పోస్తున్నట్లు చెప్పారు. ఆధ్యాత్మిక హోమియో సర్వీస్ మిషన్ సింగరేణి సంస్థ సహాయ సహకారాలతో 27 ఏళ్లుగా రైటర్‌బస్తీలో 30 వేల మందికి పైగా వైద్యసేవలను అందిస్తుండటం మా సంస్థకు గర్వకారణం అన్నారు. మాస్టర్ ఈకే మిషన్ 60 ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా 200 బ్రాంచీలు ఉండటం భారతీయులకు గర్వ కారణమన్నారు. సంస్థలో వాసుదేవ నామకరణంతో అందరిని సంబోధించడం సమానత్వానికి మంచి సంస్కృతికి నిదర్శనం అని చెప్పారు. పాతిక సంవత్సరాలుగా సింగరేణిలో ఉద్యోగిగా ఉంటూ, వైద్య సేవలను అందించిన గోపాలరావు – పద్మిని దంపతులను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఏఎస్‌జీ గోపాలరావు, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, డాక్టర్ బత్తుల కృష్ణయ్య, మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, సుబ్బారావు, పద్మిని, లత, కోటేశ్వరావు, సుగుణారావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్

జూలూరుపాడు: బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి బానోత్ ధర్మా అన్నారు. బీఆర్ఎస్ సర్కార్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో వీరభద్రాపురం, గుండ్లరేవు, అన్నారుపాడు గ్రామాల్లో శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియమాకాలు వస్తాయని ఎంతోమంది నిరుద్యోగులు, యువత, ప్రజలు త్యాగాలు చేసినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రూ.కోట్లు ఖర్చు పెడుతూ దుర్వినియోగం చేస్తున్నారని, ఆ డబ్బులను అభివృద్ధికి కేటాయిస్తే ప్రజా సమస్యలు తీరుతాయన్నారు.



నిరసన తెలుపుతున్న ప్రజాపంథా నాయకులు, కార్యకర్తలు

ప్రజాసమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎదులాపురం గోపాల్‌రావు, లింగాల వీరభద్రం, ఇరప రాజు, వెంకటేశ్వర్లు, వెంకన్న, వెంకటమ్మ, లింగాల లక్ష్మి, ఇరప పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల పేరుతో నిధులు దుబారా



మాట్లాడుతున్న రాయల చంద్రశేఖర్

ఇల్లెందురూరల్: తెలంగాణ సిద్ధించి దశాబ్దకాలం అయినా ప్రజల ఆకాంక్షలు, అమరుల స్వప్నం నేటికీ నెరవేరలేదని కానీ ఆవిర్భావ ఉత్సవాల పేరిట ప్రభుత్వం పెద్ద మొత్తంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ అన్నారు. దీక్షా దివస్ నిరసన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం నాయిని రాజ అధ్యక్షతన ఇల్లెందులో ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆగలేదని, కార్పొరేట్ పడగ నీడలోనే విద్యారంగం బంధీ అయిందని, ఆదివాసీ, దళితులకు మూడెకరాల భూమి కలలు గానే మిగిలిపోయాయని గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ సమస్యలు పరిష్కరించబడతాయని భావించిన కార్మికలోకం నేటికీ కాంట్రాక్టు పద్ధతిలోనే అభద్రతాభావంతో పనులు చేస్తున్నారని వాపోయారు. నేటికీ పలు శాఖల ఉద్యోగులు రోడ్డు ఎక్కి నిరసన తెలపాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఉద్యమకారుడు సీఎంగా గద్దెనెక్కిన రాష్ట్రంలో ఉద్యమకారులను బంధీలుగా చేసి పలు చట్టాలను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదని వారికి ఉపాధి కూడా దొరకడం లేదని వాపోయారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య జాడే లేకుండా పోయిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరే వరకు అన్నివర్గాల ప్రజలు పాలకవర్గంపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యాకూబ్‌షావలీ, అజ్మీర బిచ్చా, బుర్ర వెంకన్న, సావిత్రి, చారి, సుందర్, కాంపాటి పృథ్వీ, బుర్ర రాఘవులు, తులిశ్యా, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.